నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శనివారం 2 డిసెంబర్ 2023 | JANAGAON | పేజీలు : 8
SATURDAY, DECEMBER 2, 2023 | | PAGES





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి





## జనగామలో గులాబీదే గెలుపు

- బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యం
- గౌరవప్రదంగా గెలువబోతున్నం..
- ఎవరికీ కించిత్ అనుమానం లేదు
- కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం నాయకుల దౌర్జన్యం
- భౌతిక దాడులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

2

'ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది.. మళ్లీ కేసీఆరే మూడో సారి ముఖ్యమంత్రి అవుతున్నారు' అని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, 1957 నుంచి ఇలానే జరుగుతూ వస్తున్నదని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

- స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 1

- మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి
- స్టేషన్ ఘన్‌పూర్‌లో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తది
- 1957నుంచి ఇదే రిపీట్
- ఇక్కడ బీఆర్ఎస్ విజయం ఖాయం
- బీఆర్ఎస్ శ్రేణులు శక్తికి మించి పనిచేశారు
- వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటా
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

మధ్య పేజీలో

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

## పోలింగ్ @86.33%

### జిల్లాలో నమోదైన ఓటింగ్ శాతం

- 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 87.48 శాతం పోలింగ్
- ఈసారి 1.15 శాతం తగ్గుదల
- జనగామ సెగ్మెంట్‌లో 85.70 శాతం
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో 86.40 శాతం
- పాలకుర్తిలో 86.88 శాతం పోలింగ్
- గతంలో కంటే పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పెరిగిన ఓటింగ్
- జనగామలో స్వల్పంగా తగ్గుదల
- స్ట్రాంగ్‌రూంలకు చేరిన ఈవీఎంలు
- రేపు పెంబర్తి వీబీఐటీలో ఓట్ల లెక్కింపు

2

*ప్రతిష్టాత్మకంగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో జిల్లాలో ఈసారి 86.33 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 2018 ఎన్నికల్లో జిల్లా సగటు ఓటింగ్ 87.48 శాతంగా ఉండగా, ఈ ఎన్నికల్లో 86.33 శాతం నమోదైంది. గతంలో కంటే ఈసారి 1.15 శాతం ఓటింగ్ తగ్గింది. నియోజకవర్గాల వారీగా పోలింగ్‌ను పరిశీలిస్తే జనగామ సెగ్మెంట్‌లో 85.70 శాతం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 86.44 శాతం, పాలకుర్తి నియోజకవర్గంలో 86.68 శాతం నమోదైంది. 2018 ఎన్నికల్లో జనగామ సెగ్మెంట్‌లో 85.58 శాతం ఓట్లు పోలైతే, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 87.5 శాతం, పాలకుర్తిలో 88.5 శాతం ఓటింగ్ జరిగింది. జనగామలో స్వల్పంగా పోలింగ్ శాతం తగ్గినా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో భారీగా నమోదైంది. ఈసారి యువత, మహిళలు ఓటుహక్కు వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, హైదరాబాద్, బీవండి, ముంబయి వంటి నగరాల్లో ఉన్న ఓటర్లు సైతం స్వస్థలాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.*

*-జనగామ, డిసెంబర్ 1 (నమస్తేతెలంగాణ)*

## కల్యాణం.. కమనీయం



సీతమ్మ తల్లి విగ్రహంపై తలంబ్రాలు పోస్తున్న పూజారి

- వైభవంగా సీతారామ చంద్రుల కల్యాణం
- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ప్రజాప్రతినిధులు
- జీడికల్ ఆలయానికి తరలివచ్చిన భక్తజనం

8

## భారీ మెజార్టీతో గెలుస్తా

- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఖాయం
- నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

మధ్య పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి